
కీర్తనలు

# సీతారామ భజన కీర్తనలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# శ్రీ సీతారామ భజన కీర్తనలు.



ఏలూరు,

శ్రీ సీతారామాంజనేయ ముద్రాక్షరశాల, పవరుపేట.

కాపీ [illegible]

[వెల రు 0—1—6.

# పీఠిక.


మా చిన్నతనమునుండియు మాయింట బ్రతి శనివారమును శ్రీరామభజన జరుగుచుండెడిది. తదుపరి మా శ్రీసీతారామాంజనేయ ముద్రాక్షరశాలయందు మా మున్నగు వారలచేతను, తదితర భక్తాగ్రేసరులచేతను పాడబడుచుండు ప్రార్థనాశ్లోకములు, రామ, అంబ, శివకీర్తనలు యిందు ముద్రింపఁబడియున్నవి. ఇందుగల కీర్తనలు భక్తులందరకుఁ దెలిసినవియే యయ్యును సాంగముగ వచ్చియుండనందున, యెచ్చటనైనను సంపాదించి మీరు పూర్తిపరచ వలసినదని మా మిత్రబృందము కోరినందున మే మేగ్రామములకు వెళ్ళిన నచ్చటచ్చటగల భజనపరుల నాశ్రయించి యాకొరతను సంపూర్తిపరచి సర్వభక్తజనోపయోగముగ నుండునటుల సమకూరినంతవరకు కీర్తనలను ప్రచురించితిమి. ఇందు బొందుపరచిన కీర్తనలయం దెందేని దోషములుండిన యెడల, నవిదెల్పిన బునర్ముద్రణమున సవరించెదము.

ఇట్లు,

శ్రీరామభక్తులు,
యం. రాఘవాచార్యులు.
యం. వి. రంగాచార్యులు.

ఏలూరు
పవరుపేట,
**13—11—1922.**

శ్రీ రామసహాయం.



# శ్రీ సీతారామ భజన కీర్తనలు.

శ్లో॥ ప్రహ్లాదనారద పరాశరపుండరీక
వ్యాసాంబరీష శుకశౌనక భీష్మదాభ్యామ్
రుక్మాంగదార్జున వసిష్ఠవిభీషణాదీన్
పుణ్యానిమాన్ పరమభాగవతాన్ స్మరామి॥

## గణపతి ప్రార్థన.

నాటరాగం—ఆదితాళం.

ఉమాసుతత్వాం । భజామ్యహం । శ్రీమ । దుమా సుతత్వాం । భజామ్యహం॥ ఉ॥

రమాధవధిసుర । సమాజసేవిత । శమాదిసద్గుణ । సమాన్విత గణేశ॥ ఉ॥

ఖండపరశు హృ । త్కమలమిత్ర శశి । ఖండజూట లస । త్కాండజవాస్త్రా॥ ఉ॥

పాపౌఘతమో । భాస్కరరూప । తాపసజన మం । దారసదృశశ్రీ॥ ఉ॥

నీగుణవర్ణన । నీరజానర్చగ । భోగీశుండన ! పౌస గుని నరునకు॥ ఉ॥

లక్ష్మీగణపతె యక్షీణకృపా । వీక్షదీన సం । రక్షణ దక్షా॥ ఉ॥

నిత్యసత్య వా । జ్నిరతులైనట్టి । మృత్యుంజయముఖ। ముక్తినిగాన॥ ఉ॥

## సరస్వతి ప్రార్థన.

### హిందూస్థానితోడి - త్రిశ్ర.

నెర నమ్మితి నోభారతి । నిరతము నీదయగోరితి ॥ నె॥

పెరవానిగ జూడకమ్మ । సరసిజసంభవునికొమ్మ ॥ నె॥

పరువడినాజిహ్వాగ్రము । పైవసించి మృదువాక్యము । లిరవుగ బలికించుము జెను । తెల్లనురంజల్లగనిను ॥ నె॥

కలుముల చెలికోడల । భక్తులుమనుదుగు । నీనీడల । నలవిధిముఖసురసంఘము । కైననీవె యాధారము ॥ కలకాల ముజగముతల్లి । కవిజనమందారవల్లి । సలలితమణిమయభూషిణి । జగన్నాథకవిపోషిణి॥

## శ్రీ తారకనామస్తుతి.

ఉ. నమ్మితి రామచంద్ర మదినమ్మితి రాజకులేంద్ర మేలుగా
నమ్మితి కీర్తిసాంద్ర కడునమ్మితి దాస చకోరచంద్ర నా
నమ్మిక లేమి జేసెదవొ నమ్మగ సర్వులు గాని వారలన్
నమ్మిన యాదవాబ్ధివని నమ్మితి నిన్మది జానకీపతీ.

బేహాగ్ రాగం—ఆది తాళం.

(పంచతుండానర అనుమాదిరి)

రామరామారమ | దశారథరామా॥ రా॥

రక్షకుడావని | నమ్మితిగదరామ॥ రా॥

రావణకుంభ క | ర్ణాదులనుమర్దించిన | రవితేజయగు విభీషణుని బ్రోచినరామా॥ రా॥

అందాముగానీదు | పాదమూలజోకీన | అంతలోనహ ల్యాలేచి | మొక్కెనుగదరామా॥ రా॥

ధరణిభద్రాచల | ధామశ్రీరామా ! దయతో నేలు ము | దశరథరామా॥ రా॥

## శ్రీమదాంజనేయస్తుతి.

మ. తనదంగాయముచేత రామచరణద్వంద్వైక, దాస్యంబు సే
చ్చినభక్తిందగు వాక్కుచే ననిశమున్ శ్రీరామనామ ప్రకీ
ర్తనముం జిత్తముచేత రామ పరతత్వధ్యానముంజేయు శ్రీ
హనుమంతుర్ణసముపాశ్రయింతుమదబీష్టార్థంబుసిద్ధింపగన్.

ముఖారిరాగం—ఆది.

ప్రసన్నాంజనేయం । మొక్కెద । ప్రభాదివ్యకాయం॥ ప్ర॥

వాయునందనం । వరదృఢకాయం । వసుధాశీలం వరసుపావనం॥ ప్ర॥

రుద్రస్వరూపం । రౌద్రాకారం । రాక్షసాంతకం । రణజయశూరం॥ ప్ర॥

రామలక్ష్మణా । రక్షితలోలం । లంకాదహనం । రావణహరణం॥ ప్ర॥

సీతాన్వేషణ । చేతోమోదం । చూడామణిం । శ్రీరఘుముద్రిం॥ ప్ర॥

శాఖిబహుతతి । శాఖాలూనం । రామకృష్ణ । దాసాశ్రితశరణం॥ ప్ర॥

కమాచిరాగం—ఏకతాళము.

(నినుబాయగలనాసామి-అనుమట్టు)

నిన్నేనమ్మితినిరా । రామ॥ ని॥

నన్నుబ్రోవకున్న । నిన్నువిడువనిక॥ ని॥

కరిరాజుమొరవిని । సరగునబ్రోచితివి । భారామహరినను । వేగబ్రోవవేల॥ ని॥

పాహిపాహియని । మొరలిడినంతనె । ద్రోహియైనకా । కాసురుబ్రోవలేద॥ ని॥

భక్తులబ్రోవగ । శక్తుడవీవని । ముక్తినొసంగనను । రక్తిగొల్చుచుంటి॥ ని॥

ధరణిభద్రాచల | పురమున వెలయు | సీతారామ
నన్ను | బ్రోవ వెనతతము॥ ని॥

సురటరాగము—రూపకము.

(అంబబ్రోవవమ్మా-అనుమట్టు)

శ్రీధవానమామి | నా | చింతదీర్ప వేమిసామి॥ శ్రీ॥
శ్రీధవా భుదాస్తపద | జలజయుగ్మనా బారవ | ప
ద్మోధిశ యూనవిబుధ | పాలా | యీజాలమేల॥ శ్రీ॥
గోపబాలగోపి లోల | గోగణపరిపాల, | గోపతిహిత|
గోపతినుత | గోవర్ధనధరమురారి॥ శ్రీ॥
పరమపురుష | పాపశోష | పండితహృత్కమలపోష |
ధనివల్లూరుపురనివేశ | దాసపెరయూఖ్యపోష ॥ శ్రీధవ॥

జంఝూటిరాగం—రూపకం.

(తిగినవరుడుకానిపీడు—అనుమట్టు.)

రామచంద్ర | నన్నుబ్రోవ | రావదేమిరా॥ రా॥
కామకోటి | సుందరాంగ | కలుషభంగ ఖగతురంగా॥
సూరాన్వయ | కలశోదధి | సోమా సుగుణాభిరామ |
ధీరాసగరదనుజవి | ధారార్చితభృగుకుమార॥ రా॥
సిరిశరనన్ | కరుణజూడ | అరమరలేలా | నిరతముని
స్సారనమ్మితి | వరదాయక | కరుణాకర॥ రా॥
ధారుణి| వల్లూరుపురవి | హారమురహరా| వీరయూఖ్య|
హృత్ఫుల్లాం | భోరుహవారిసారసాక్ష॥ రా॥

కల్యాణిరాగం—ఆది.

(ముదమునన నిను పలుమరు బిలువగ-అనుకృతిమట్టు.)

యెదువర సరసీరుహాలోచన నా | మదిని | ముదము | గదియ బ్రోవు | కేశవ|| యె||

మదనజనక | బిదురపాణిసేవిత | మదయామిని | శర హాతశత | ధృతినుత ||యె||

వందనమిదేముచి | కుందరవరదనా | కెందమందు నసీ | సుందరపాదములు | పొందుపరచు | గోవిందజనార్దన | యిందుధరార్చిత | సుందరధృతవర | మందరాద్రిసాంద్రకృపా సాగర | నంవితామరనంద శ్లోశహార|| యె||

నరాసకత్రిభూవనా | భరాదురితాపహా | అరామరలేలనా | మురావిమశ్రీసఖా || ధరనుతోల్లవ | ల్లూరినిగమవర| పరిపాలకగోపాలక వినుమిక | కరుణతోడ | వీరయాఖ్యునేలిన| గానలోల | దీనపాల | మురహార|| యె||

పూరికల్యాణి—ఏకతాళం.

భజగోపాలం | రాధాలోలం| భజగోపాలంభజే| హేజీవనం రాధాలోలంభజే||

బిందుబంధనం | కందర్పచందనం | భజగోపాలంభజే| హేజీవనం|| రా||

చాణూరమర్దనం | రాధా కేశిజీవనం | రాజగోపాలం భజే | హేజీవనం|| రా||

శృంగార మోహానం | మంగళప్రదాయకం | రాజగోపాలంభజే | హేజీవనం|| రా||

బర్హి బర్హి పోషకం । బ్రహ్మాండనాయకం। భజగోపాలంభ జే । హేజీవనం । రాధాలోలాంభ జే॥

బేహాగ్—ఏక తాళం.

కలనిజమాయనే । కలికిరొవినవే॥ కల॥

చూపుకు బాలురే । సొగసైన నారలే । రేపుసరారే । ఓ । రాణిమహామ్మదులే॥ కల॥

నామదిలోన । సరులసగారె । ఈమహిలోనే । సెరుగనివారలె॥ కల॥

పురుషులుచూడగ । పురాణపురుషులె। మర్యాదలేదే। మహానుభావులె॥ కల॥

దాసజవానులె । జాతికమీరులె । వాసవవినతులె । వారిజనేతురలె॥ కల॥

భద్రాద్రివాసులె । భవ్యయశోద్భానులే । భద్రాద్రి రామదాస । పాలితచిద్విలాసులె॥ కల॥

జంఝూటి—అటతాళము.

రామునీవారము । మాకేమీ విచారము॥ స్వామినీ దేభారము । దాశరధిజీవాధారము॥ రాము॥

తెలిసితెలియకేరము । మాదేవునిదుపకారము। పులకితశరీరము । మది పులకాంకురపూరము॥ రాము॥

ఘోరాంధాకారము । సంసారమె నిస్సారము । శ్రీరాములయవతారము । మదిచింతించుటె । సారము॥ రాము॥

ఎంతోవిస్తారము । ఆవింతల యొయ్యారము । ఎంతో శృంగారము । సీ । తేనునియవతారము॥ రా॥

ఇతర సేవకోర్వము । రఘుపతి నే నమ్మినారము । అతి
రాజసులఁజేరము । మాకిత జేమందారము॥ రాము॥

అనుహిమ విన్నారము । భద్రాద్రి కనుగొన్నారము।
రామదాసులమైనారము । మదిరంజిల్లుచున్నారము॥ రాము॥

సురట—ఆదితాళం.

రాముని భజియించ వేమనసా । తడవేలనిప్పుడే॥ రా॥

దంతపఙ్క్తి దప్పిశిరమునూచుచు । దాతగాకమునుపే।
బలవంతముడగి । కరిబూని గడగడవణక కుండమునుపే । అం
తటనటునిటు । కదలనేరకను చింతచేకృశించకమునుపే । అం
తలోనె। చాలివచ్చెపోయని। అట్టికంట తడిబెట్టకమునుపే॥రా॥

ఆలిగాంచి తెగవదరకుండుమని । అదరిపడకమునుపే।
చుట్టాలువచ్చి। గడువదుపొమ్మని చూడకుండమునుపే। దాసా
లువచ్చి చేతికందుబిడ్డలు । పాలుపంపులవి గోరకమునుపే ।
కాలమెరిగి కోడండ్లపాగదునా । కసరికసరి పైభుముకకము
నుపే॥ రా॥

కుక్కిమంచమున మూత్రాదులబడి । కొట్టుకోక
మునుపే। కఫమెక్కి కంఠమున మాటరాక స్పృహ నెరుగకుం
డమునుపే । మక్కువగల దారాపుత్రాదులు । మాగతియే
మని యడుగకమునుపే । ఒక్కసారి నారాయణయనుమని ।
నొక్కబంధువులు చెప్పకమునుపే॥ రా॥

సీతపైత్య శ్లేష్మాదులలోబడి । చిక్కుబడకమునుపే ।
కడుగోత వేసి బంధుకోటిలోపల రోయబడకమునుపే । బేత
పూడి పరబ్రహ్మ నాసుకవి । నీతిబోధమది దొలగకమునుపే।

ధాతువ్రాలు గడచెరమ్మనుచు । యమదూతలొచ్చి శిగబట్ట కమునుపే॥ రా॥

తోడిరాగము—రూపకము.

శ్రీసుదర్శన దాసశిష్యుడు । శ్రీరామానుజు డెంతటి । పుణ్యుడో భళి॥ శ్రీ॥

భాసమాన చరితుడు । ప్రభావజ్ఞన భక్తిహితుడు । దాసానదాసుడు జగ । ధీశుని తిరుమంత్రములవ । లేశంబును మరువడితడు॥ శ్రీ॥

భరతశాస్త్ర సంగీత । పద్ధతులకు శిష్యతతికి । త్వరగతుల పఠింపనేర । సరసమతుల గావింపుచు । పరమాత్ముల నెరుకపరచు॥ శ్రీ॥

తల్లినోచిన నోముఫలము। ధర జన్మించినఫలము। కొల్లగా శ్రీహరిమెప్పిని । యుల్లంబున నాట్యము । రంజిల్ల నెపుడు సేయునహాహా॥ శ్రీ॥

భేషుభేషనుచు మెచ్చుచు । బేతపూడి పరాబ్రహ్మ ! దాసకవిహంగీకృతి । భాసురమగు కుసుమమాల । భంగినితని మెడవైచెను॥ శ్రీ॥

ఆనందభైరవి—అటతాళం.

కస్తూరిరంగయ్యా। కరుణించవయ్యా। సు। స్థిరమూగన మ్మితయ్యా॥

నిస్తూలవై భావా । అస్తీవారదపారా। వస్తావానుచు నిన్నే । బ్రిస్తూతించెదనయ్యా॥ క॥

తీరైనకావేరి । తీరమునను ప్రణవా । కారసౌధమునం దునా । కూరిమి నెలకొన్న । వారిజనాభా నీ । వాడాను వీడాను । వేడూకతోడను॥ క॥

కుమతీని । మూఢూని । గుణహీనునినన్ను । విమలూని జేయరాదా । సుమశారాజనకా నీ । మహిమాలెన్నగ వశమూ । కమలాభవాభవా । అమరేంద్రులకైన॥ క॥

ఘోరాసంసార మాహార్ణావమేరీతి । గొబ్బూనదాటేదనూ । సారసాక్షుమే । నేరామెన్నగవశమూ । న । స్మేరీతి గాచెదవో । సీరాజానిభగాత్రా॥ క॥

ఉ ఏమిర రామచంద్ర యికనేటికి నేచెదొ మాటిమాటికిన్
బామరుడాటనో మిగుల పాతకజాలములోన నుంటనో
యేమియొనర్చినన్ సుతునియెగ్గుల తండ్రికి గిన్కపుట్టునే
నీమదిచిత్తగింపుమిక నిక్కమునమ్మితి జానకీపతీ॥

బిలహరిరాగము—అటతాళం.

రామూనిచెరితాము। కోమాలివిన వే॥ ప్రేమాతో విను వారికి । మోక్షముగలుగు॥ రామూ॥

భూమిదుర్జనులాను । బొత్రివగజాలాగ । తామాగజాసనతో । మొరబెట్టగా । నామహాత్ముడు సురలతో । క్షీరాబ్ధిదరికేగ జనునుతింపక । నీమనోభీష్టంబుదీర్చెద । ప్రేమతోజనుడనిను శ్రీహరి॥ రా॥

ధారుణిలోపాలా । దశరాథమహారాజు । కోరి, పుత్రి కామేష్టి గావింపగా । నారాజసతులలో । సతివకౌసల్యాకు । శ్రీరాములనబుట్టె । నారాయణాంశుడు । చారుధర చక్రింశ

భరతుడు | సరవికైకకు | నాసుమిత్రికు | చేరిశత్రుఘ్నుండు శంఖం | శేషుడే లక్ష్మణుడు గల్గెను॥ రా॥

మునివెంటలక్ష్మణుడు | తానుజనుదెంచి | దనుజాలదునుమాడి | తపసిజన్నముగాచి | పనివాడియహల్యా | శాపముబాపి మిథిలాకు | జని జనకరాజునిగాంచి | శంభుని విలుదునిమి | జనకజనుపెండ్లాడిదివిజుల | సన్నుతింపగ మరలిమార్గం | బుననుదీర్చనజామదగ్నిని | బోడచిగెలచి | యయోధ్యకరిగిన॥ రా॥

జనకూనిపంపున | జనకరాజయునులక్ష్మ | ణుడుతాను వనమునకేగి | గుహునిమన్ననజేసి | భాగీరథినిదాటి | చిత్రకూటనగమెక్కి | భరతునకుపాదుకలొసంగి | జని | భరద్వాజునిని | శరభంగునిసుధేష్ణను | నత్రివాల్మీకుని | యగస్త్యాదులను | గనుగొని | మొనసిపంచవటినివసించిన॥ రా॥

మాయాసీతనుబాసి | మారీచుదెగవేసి | సాయుజ్యపదవి | జటాయునకుదయచేసి | నాయడసుగ్రీవు | నరసివాలిని దునిమి | వాయుజాతసీత | వార్తలాలకించి | తోయధినిబంధించిదురమున | దొడరిరావణకుంభకర్ణుల | మాయరేయిని | బలయుతంబుగ | మర్దించి | విజయంబుగాంచిన॥ రా॥

బేహాగ్ రాగం—ఆదితాళము.

శంకరా ప్రోవరా | చంద్రశేఖరా॥ శం॥

ఇంక నెవ్వారురా | యిమ్మహిలోహరా॥ శం॥

వ్యోమకేశావాపరం | ధామపరాత్పరా | వామదేవానీ | వాడనురాదేవా॥ శం॥

ధర మోహినీపుర । వరసక లేశ్వరా । శరణనగావరా। మొరవిన వేమిరా॥ శం॥

సురటరాగం—ఆదితాళం.

అంబబ్రోవవమ్మ । వేగనారీ । గీర్వాణి । జగ । దంబ॥ బ్రో॥

అంబబ్రోవవమ్మాశ్రీమ । దఖిలసురగణార్చితాంఘ్రి । కంబుకంధరీనమామి । గౌరీ ఓంకారిజగా॥ దాంబ॥

లోకజనని లోకహనని । లోక మోహినీశుభాంగి । శ్రీకరీపశ్రీభాకరీశ । చిత్తరంజనీనమామి॥ అంబ॥

దంతిగమని శ్రీమదనంత । రూపిణిదైత్యనారీ । చింతవీర్ణవమ్మా । రెండుచింతలపురీవిహారి॥ అంబ॥

ఉ. హాళినిదాటకిందునిమి యాగము గాచి యహల్యబ్రోచి సీ
తాలలనన్వరించి రణదర్పితరావణకుంభకర్ణ ము
ఖ్యాళివధించిరాజ్యము నయంబుగ నేలినరామచంద్ర భూ
పాలుడు రంగశాయి మనపాలగలండు విచార మేటికిన్.

యమున—చాపు.

దీనదయాళో । దీనదయాళో । దీనయాపర । దేవదయాళో॥ దీన॥

కనకాంబరఘన । శ్యామదయాళో । సనకాదిముని యోగి । వినుతదయాళో॥ దీన॥

శరధిబంధనరామ । చంద్రదయాళో। వరదానవబృంద। నందదయాళో॥ దీన॥

నారదముని దేవ| నాధదయాళో | సారసాక్షి రఘునాధ దయాళో| దీ॥

దశరధసుతలోకా | ధారదయాళో | పశుపతిచాప | త్రుటితదయాళో॥ దీ॥

ఆగమకల్పిత | అమితదయాళో | భోగిశయనపరమ | పురుషదయాళో॥ దీ॥

వరభద్రాద్రిని | వాసదయాళో | పాలితశ్రీరామా | దాసదయాళో॥ దీ॥

## కల్యాణి—చాపు.

ఇన్నిగల్గి మీారూరకున్న నే | నెవరివాడనౌదు॥ కన్న తండ్రివలె రక్షించుటకును | కరుణయేలరామా॥ ఇ॥

అక్షయ మియ్యగదలచితె శ్రీమహా | లక్ష్మిదేవిలేదా | రక్షించగ దయగలిగితె భూమియు రత్నగర్భగాదా॥ఇ॥

పక్షపాత మెడలించితె చేతులా | పరుసవేదిలేదా | యీక్షణమున దయగలిగితె సంచితగత మున్నదిగాదా॥ ఇ॥

కనుగొని నిర్హేతుక కృపజూచితె | కల్పతరువులేదా | మనవాడని నెనరుంచితె చిం | తామణియున్నదిగాదా॥ ఇ॥

పెనబడు వెతదీర్చను శరణాగత | బిరుదునీదెకాదా | వనజభవాండములేదు | దొరలు | దే | వరవారలెకాదా॥ఇ॥

కరి ప్రహ్లాద విభీషణాదులను | కాచితివనివింటి | హార సుర బ్రహ్మాదులకంటేనిను | అధికుడవని వినియుంటి॥ ఇ॥

సిరినాయక నీ మరుగుజొచ్చితిని | చేపట్టుమటంటి | కరుణతో భద్రాచల రామదాసుని| కావుమయనియుంటి॥ ఇ॥

కేదారగౌళ—ఆది.

మంగళాలయా | మామవదేవ | పంకజాసనా | భావిత భావ॥ మంగ॥

దేవకీవసు | దేవతనూజ | దివ్యకిరీట దళితభవబీజ | సర్వయోగవిచింత్యపదాబ్జ| సంగతాఖిల| సాధుసమాజ॥ మం॥

అపరిమితానంద | బోధస్వరూప| అతికరుణాకర! కర ధృతచాప | కపటదైత్యహార | ఖండితపాప | కనకాంబరధర| కవితకలాప॥ మంగ॥

మకరకుండల కే | యూరవిభూష | మనసిజశతకోటి| మంజులవేష | వికచకమల సన్నిభవిపులాక్ష | విమలహృదయ గోపాలకరక్ష॥ మంగ॥

కలితశ్రీకౌస్తుభ | కమనీయకంఠ | కరుణారసభర | మిళితవైకుంఠ | పరిపాలయభువి | భాగ్యవితరణ | గురుభక్తి నారాయణ | తీర్థశరణ॥ మంగ॥

జుజావంతిరాగం—ఆది.

నందగేహినీ | మందగామినీ | సుందరాననాయశోద| సురమోహినీ | నిందితామరీ | నీలకంబరీ | మందంమందమా యాతి | మధురభాషిణీ॥ లోకనాయకం యోగితారకం | బాలకమథయాతి | భగవంతం కృష్ణం॥ అంబుజాననం | అబ్జ లోచనం | కంబువర్ణమపి శ్రీరామనామా॥ నం॥

కేదారగౌళ—ఆదితాళము.

సరసిజనయనాయ | సకలాలోకహితాయ | వరలోక సంభవాయ | నారాయణాయ | శరదిందువదనాయ | శతమ న్మధసమాయ | నిరవధికగుణాయ | నారాయణాయ॥ స॥

కలయకల్యాణాని | నారాయణాయ | బలభద్రవరజా యు | నారాయణాయ॥ స॥

నందగోపసుతాయ | నగరాజధీరాయ | సుందరచర ణాయ | నారాయణాయ | ఇందిరామందిరాయ | యీప్సితా ఫలదాయ | చందనాదిగంధితాయ | నారాయణాయ॥ స॥

గుణతరకరుణాయ | గోకులభూషణాయ | పరిజనపాల నాయ |నారాయణాయ | నిరుపమసుందరాయ | నీలమేఘని భాయ | పరపురుషలక్షణాయ | నారాయణాయ॥ స॥

నవపల్లవకరాయ | నవమణిభూషితాయ | కవిజన నాయకాయ | నారాయణాయ | అవనివల్లభాయ | ఆశ్రి తావత్సలాయ | శివనారాయణ | తీర్థసంసేవితాయ॥ సర॥

సురటరాగము—ఆదితాళము.

వేయుమాటలేలా | హరిని బాయూగాజాల॥ వేయు॥

కాయజుని మాయలచే| గాసినొందీహేయ| కాయమే సతమని | యెదవు | సరేసరేచాల్॥ వేయు॥

ధర్మమాదిలోనా మూటి| దారినిమరచి | పేర్మినాలవ దారి గనుము | భళిభళిచాల్॥ వేయు॥

ఉరగానగేశుని| మరువకుమూాదీని| నిరతము పరహిత మతిని | నదేసుమీ మేల్॥ వేయు॥

### ఆరభిరాగము—ఏకతాళం.

రామా | జయరమారామ | రఘురామ | రాక్షసవిరామ॥ రణభీమా | కాకుత్స్థ | కుల | కలశాంబుధిసోమ | సద్గుణస్తోమ | నీరదశ్యామ | పట్టాభిరామ | త్రిజగన్నుతనామ| తులసీదళధామ॥ రామ॥

రా రా | పరతత్వవిహార | దురంతపాతకవిదూర | ఘనసారసార | యశోపారవార | గంభీర | అతసీకుసుమాభశరీర | హరిచందనాద్యలంకార | కరప్రభృతిదైత్య | కాంతార | కఠోర | కుఠార| సుధీర | దశకంధర| హరసుందర॥ రామ॥

వావా | ప్రహ్లాద | నారదసురాదివినుత | సత్యావా| శీల | పితృవాక్య| పాలన| పరిమాహ్లాద | సుజ్ఞానాజ్ఞానవిభేద | ప్రవిషాద వల్లికాచ్ఛేదా | భూనాథనాథ | తవపాదభక్త | సంపాదిత | సాధుజనా ధరణా భరణా కరుణాకర॥ రామా॥

అలుకా | జనకాత్మజ | [illegible] | కలికిపంజరపుచిలుకా | పలుకవదియేల | వాగమృతధారలను | చిలుకా | రఘువంశరాజతిలక | సుపరిమళ మృగమదతిలక | వరశంఖచక్రోజ్వలశుభరేఖ | కవితపదాబ్జ | వశాని | కృష్ణాబ్జమందిరేశ॥ రామా॥

### సావేరి—ఆదితాళము.

అంబనీదు| పాదాంబుజములు| సతతంబుదలతునమ్మా॥ సదయకమలాంబనీదు॥

శంబరహృత హృదయాం బుజఘన | రోలంబగుణ కదంబా | జగదంబ॥ అంబ॥

కోటిభాను సమధాటిహాటక కి| రీటి విధులలాటి| మా తల్లి| మేటినిశాటాటవిక్రుపీటి | పాటలధరి మృగమేటి ఘోటి| దుర్గాంబనీదు॥అం॥

మంజవాణి | బుధరంజనికోమలి | కంజసదృశపాణి | మాతల్లి | కుంజరరిపు | మదభంజని మునిహృ | త్కంజనిల యా | సురపుంజ వినుతజగ॥ దంబనీ॥

అల్లశ్రీధరుని | చెల్లెకుమారుని | తల్లిగిరిశువల్లీ | మా తల్లి | తల్లితోట్ల వల్లూరిమతల్లిజ | వల్లివిర యూఖోల్లాసిని భ్రమ॥రాంబనీదు॥

ముఖారి— త్రిపుట.

మనవి | నైకొనుమయ్య శౌరీ | మంజుకాంచన వసన ధారీ॥మ॥ అ॥ప॥ మనములో | మాశుభముగోరి | మనుపనీ సరివారలేరీ॥మ॥ అనిశమ్మిక్కట్టులడంపగ | నన్ని మేళ్ళు దయ సమకూర్పగ| నినుంజూపిమాతండ్రివోయె | నీవుమమ్ముఁబ్రోవ సమయమిదియే॥ మనవి॥

1 మందమతియగు దుర్యోధనుఁడు, పొందుగ మా పాలొసంగడు| నెందటిది తగదనిన విడువడు| డెందముననవినీతి మూర్ఖుడు॥ మ॥ విందువుభయులకు నీవుఁగదా? పొందు సేయు టతినీతిగదా ? విందులఁబ్రోచుట కీర్తికదా ? నందివాడ జగన్నాధవరదా ! మ॥

1 రుచిరపక్వబింబాధరి। ఖచనిర్జిత। మధుకరీ। ప్రచురభక్తభ
వ్యకరీ। రఘురామ। మనోహరీ॥ హా॥
2 అశనికరాదిస్తోత్ర। హరచాపలతాదాత్రా। కుశకసుత
స్తుతిపాత్రా। దశరథభూవరపుత్రా॥ హా॥
3 సురపతినీల సదృశాంగ। కరుణావిస్ఫురదపాంగ। తరణికు
లాంభుజపతంగ। తాటకాసుకీవిభంగ॥ హా॥
4 నందివాడజగన్నాథ। వందిత। భద్రగుణయూథ। కువ
సమయ శోవిహారి। కుజనహారి। దశముఖారి। హారతీ॥

సౌరాష్ట్రరాగం—ఆది.

నీనామారూపములకు। నిత్యజాయామంగళం॥ నీనా॥
1 పవమానాసుతుడుబట్టు। పాదారవిందములకు॥ నీ॥
2 పంకజాక్షి నెలకొన్న। అంకాయురమునకు॥ నీ॥
3 నళినారితేరు గేరు। నవ్వమోమునకు॥ నీ॥
4 నవముక్తాహారములు। నటియించు నురమునకు॥ నీ॥
5 ప్రహ్లాదనారదాది। భక్తులు పొగడుచుండు॥ నీ॥
6 రాజీవనయనత్యాగ। రాజావినుత మైన॥ నీ॥

స్వస్తిప్రజాభ్యః। పరిపాలయంతాం। న్యాయేణమార్గే
ణమహీంమహీశాః। గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తునిత్యం। లో
కాస్సమస్తాస్సుఖినోభవంతు॥

మనోజవం మారుతతుల్యవేగం। జితేంద్రియంబుద్ధి
మతాంవరిష్ఠం। వాతాత్మజం వానరయూథముఖ్యం। శ్రీరామ
దూతం శిరసానమామి॥

శ్రీరామదూతం । శిరసానమామి.

1. మకుటారత్నకాంతి । మధితాతమిశ్రం॥ శ్రీరా॥
2. అరుణోదయరుచి । రాననకమలం॥ శ్రీరా॥
3. స్వర్ణపింగళభా । స్వరనేత్రయుగళం॥ శ్రీరా॥
4. చలితమకరకుం । డలగండభాగం॥ శ్రీరా॥
5. దినమణిశతనిభ । దివ్యప్రకాశం॥ శ్రీ॥
6. తరళరుచిరబుధ । తరవరహారం॥
7. నవమణిమయరశ । నామధ్యభాగం॥
8. సమలంకృతదివ్య । స్వర్ణోపవీతం॥
9. కటితటవిలసిత । కాంచనచేలం॥
10. వజ్రాయుధఘోర । వరకరావాలం॥
11. సకలసద్గుణబృంద । సారపయోధిం॥
12. మంజుమంజీర । మహితాపదాబ్జం॥
13. రామచంద్రపాద । రాజీవమధుపం॥
14. రామలావణ్యాభ్రి । రాగామయూరం॥
15. రాఘువీకథా । రంజితరామం॥
16. ప్రబలజలధిసేతు । బంధననిపుణం॥
17. లంకావరోధని । శ్శంకితహృదయం॥
18. రావణాఘునయుద్ధ । రామాతురంగం॥
19. స్తబలీకృతధృత । సంజీవాద్రిం॥
20. దనుజనివహావన । దహానదవాగ్నిం॥
21. అక్షకుమారసం । హారణావిక్షేపం॥
22. సప్తమంత్రిసుత । శలభకృశానం॥

23. కవిదృక్చకోరసం । గతిచంద్రబింబం॥
24. మధువనమధువన । మత్తకపీంద్రం॥
25. రామకథామృత । రసికలావణ్యం॥
26. వాల్మీకికృతవాక్య । వనసరోహంసం॥
27. శ్రితజనకువలయ । సీతామయూఖం॥
28. దాసాముఖాంభోజ । దశశతభానుం॥
29. కౌసలేయకార్య । కరుణాసమర్థం॥
30. దివ్యవేగగోష్ప । దికృతజలధిం॥
31. తరుణాయతిదో । స్తంభగంభీరం॥
32. సౌమిత్రిసన్మోహ । జలదసమీరం॥
33. అబ్ధిమధ్యమధి । తాసురవారం॥
34. రామాయణసరో । రాజీవహంసం॥
35. అవనీజదత్తా । హారాభిరామం॥
36. భద్రాచలారామ । భద్రాసమేతం॥
37. హేలాపురీశ । శ్రితమందారం॥
38. మోహానాఘనపెద్ద । ముక్తినిదానం॥
39. ధరసుందరరామా । దానానుపాలం॥
40. మంగళంబంజనీ । మదూతపుత్రం॥

శ్రీరామదూతం శిరసానమామి॥

కాయేనవాచా మనసేంద్రియైవా । బుధ్యాత్మనా ప్రకృతేస్స్వభావాత్ । కరోమియద్యత్సకలంపరస్మై । నారాయణాయేతి సమర్పయామి॥ (అని చెట్టించి పాడవలెను.)

సంపూర్ణము.